కళాభారతికి, కళాప్రపూర్ణకు

కనకాభి షేకము

రచన : కుమార్తె పోలేపల్లి సుహాసిని, ఏం. ఏ

ఆంధ్ర శాఖాధ్యక్షురాలు

సెయింట్ థెరిసా మహిళా కళాశాల ఏలూరు

వేదిక అనంతపురం - లలితకళా పరిషత్తు 10-4-1988

సరస సంగీత సాహిత్య సాంస్కృతిక తోరణం.

రాణ్మహేంద్రపుర కృష్ణరాట్కవి ప్రాంగణం.

ఆది యొక సరస్వతీ సామ్రాజ్య హేతి,

అది యొక ధనలక్ష్మీ సామ్రాజ్యలీల.

ఆయింట విరిసిందొక అపూర్వ కుసుమం;

సుశీలా కృష్ణరావుల పూర్యజన్మఫలం,

పుట్టినది మొదలు వ్యాపించింది అసుమ పరిమళం,

అపురూప విజ్ఞాన విలసితం ఆమె జన్మం.

సకలకళా నిష్ణాతృత్యం ఆమె స్వంతం

సర్వశాస్త్ర సారం ఆమె జీవనసారం.

కరతలామలకం ఆయమకు గీతాసారం

సరస వాగ్ఝరీ ప్రవాహం ఆమె భాషణం

మధుర గంభీరయుతం ఆమె శారీరం

అమెయే అలనాటి కృష్ణకుమారి

అమెయే ఈనాటి లక్ష్మీకాన్తం

ఆమె కామెయే సాటి ఉపన్యాస కళలోన

ఉత్తమ మహిళయామె మహిళాలోకాన

ఉవిద నడిపింది ఉద్యమాల నెన్నో

ఋజువు చేసింది అబల సబలయౌనని

స్వర్ణ కంకణ గ్రహీత స్వర్ధ మణియామే

దేవీ సాక్షాత్కార పునీత వరదేవియామె.

బిరుదుల నెన్నో పొందింది విదుషీమణియై

కావ్యముల నెన్నో వ్రాసింది మధురకవి పుత్రికయై

కవితలల్లింది ఉభయ భాషలలోన ఉభయ భాషా ప్రవీణయై,.

ఘన సమ్మానముల నెన్నో పొందింది మానవతియై

ఎన్నెన్ని జన్మల పుణ్యమో ఎన్నెన్ని జన్మల తపఃఫలమో

లభించింది ఈనాడు లక్ష్మీకాన్తమ్మకు

సమ్మానాలకే తలమానికం కనకాభిషేకం.

అలనాడు జరిగెలే కనకాభిషేకమ్ము

రంగారు బంగారు కవితల రంగాజీకి

ఈనాడె జరిగెలే కనకాభిషేకమ్ము కళా ప్రపూర్ణ కును.

ఇలలోన ఈ శతాబ్దిలోన,

ఆపూర్వం, అద్భుతం, ఒక కాంతకి సత్కారం

కళాభారతికి కళారాధనం

అసత్కాంతుల లక్ష్మీకాన్తమ్మకు అక్షరార్చనం.

దీనార టంకాల తానమాడును తెలుగు మొలక

ఉన్నతంబుగ వెలుగు ఉభయ భారతి యామె

సరసవాక్పటిను చెలువొందు ఆంధ్ర సరస్వతియామె

కవిసార్వభౌము ప్రౌఢ వాక్పటిమయు

అల్లిక జిగిబిగుల అల్లసాని పెద్దనయు.

ముద్దులొలుకు పలుకుల ముక్కు తిమ్మనయు,

అతులిత మాధురీ మహిమల ధూర్జటియు,

సరసవాక్చాతుర్య ధుర్య రంగాజీయు,

రామకథా కావ్యగాన ధురీణ మొల్లయు,

తేనెలూరు తేట తెలుగుల కృష్ణరాట్కవియు

కలబోసి రూపొందె లక్ష్మీకాన్తమ్మగను.

తగునులే ఈ సమ్మానమ్ము ఆ లలనా శిరోమణికి

హైందవ ధర్మ ప్రచారిణికి, బ్రాహ్మీభూషణికి

సాహితీ రుద్రమ్మకు, సంగీత కళానిధికి

ధన్యమాయెనుగా నేడు ఆమె చారిత్రమ్ము

కనకాక్షరాల లిఖియింతురుగా ఆమె నామమ్ము

అందుకొందువుగాక సరస్వతీ సామ్రాజ్య సామ్రాజ్ఞీ పటమ్ము

దివినుండి కురిపింతురీ రోజు పుత్రిపై

పన్నీటి జల్లుల్లు నీ తల్లి దండ్రుల్లు

నీదు ఉన్నతికి కారకుడు నీదు పతి దేవుడు

ఇచ్చుగాక ఆశీస్సులు నీ కెప్పుడు.

తరియింతుమ్మ మేము నీదు సంతానమ్ము

కన్నులార కాంచితిమి కనకాభిషేకమ్ము

దక్కినదిలే యీ ఘన గౌరవమ్ము

అనంతపుర సాహితీ రసికులకు

పరమ ధార్మికులు, వరమపూజితులు రాధాకృష్ణ దంపతులు.

ఇలను వెలసిన పార్వతీ పరమేశ్వరులు

జగమెల్ల మెత్తుదలే ఆదిదంపతులను

భగవాను డిచ్చుగాక దీర్ఘాయువులు వారికిని

సర్వేశుడిచ్చుగాక పూర్ణాయువును లక్ష్మీకాంతమ్మకును.

వినమ్రతతో<br><br>భవత్పుత్రి<br><br>సుహాసిని

10-4-1988